ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలి

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 2: జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం, 400 మీటర్ల వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని మంజీరా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఉత్తర్పల్లి మాణయ్య కోరారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం మంజీరా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం, 400 మీటర్ల వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేశామని గుర్తు చేశారు. పట్టణ జనాభ అవసరాల మేరకు ఇండోర్ స్టేడియం, వాకింగ్ ట్రాక్ విధిగా మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్, సలహాదారు శ్రీనివాసరావు, కులకర్ణి, ఉపాధ్యక్షుడు బ్రహ్మం, నవాజ్, రామకృష్ణ, సత్యనారాయణగౌడ్, మల్లయ్య, కృష్ణగౌడ్, సురేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంజీరా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మాణయ్య

యాదవులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

జిన్నారం, అక్టోబర్ 2 : గొర్రెల పెంపకంతో యాదవులు ఆర్థికాభివృద్ధి సాధించాలని సర్పంచ్ లావణ్యశ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటేశంగౌడ్ అన్నారు. జిన్నారం పంచాయతీలోని పెద్దమ్మగూడెం గ్రామంలో పది మంది లబ్ధిదారులకు, జంగంపేట గ్రామంలో ఇద్దరికి రెండో విడత గొర్రెలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులవృత్తులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. యాదవులు ప్రభుత్వం అందజేసిన గొర్రెలతో ఆర్థికంగా బలపడాలన్నారు. గొర్రెల పంపిణీ కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదని, తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ యాదవుల అభివృద్ధి కోసమే ప్రవేశపెట్టారన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. అనంతరం యాదవులు వారిని సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు శ్రీనివాస్‌యాదవ్, మహేశ్‌యాదవ్, వెంకటేశ్‌యాదవ్, దుర్గేశ్‌యాదవ్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గొర్రెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ లావణ్యశ్రీనివాస్‌రెడ్డి

ముగిసిన జీవీఆర్ఎస్ స్మారక చాంపియన్‌షిప్

పటాన్‌చెరు, అక్టోబర 2: నియోజకవర్గంలో క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గూడెం మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని జీహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన గూడెం విష్ణువర్ధన్‌రెడ్డి స్మారక 9వ జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గూడెం మధుసూధన్‌రెడ్డి

మహాత్ముడి అడుగుజాడల్లో నడవాలి

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 2 : గాంధీ మహాత్ముడి అడుగుజాడల్లో నడుస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పటాన్‌చెరు పట్టణంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా జరిపారు. జీహెచ్ఎంసీ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, గాంధీ థీమ్‌పార్క్‌లోని విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యం, అహింస ద్వారా గాంధీజీ దేశంలోని ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చారన్నారు. సీఎం కేసీఆర్ గాంధీజి మార్గంలో పేద, బడుగు, బలహీనవ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ప్రధాన కూడల్లోలను గాంధీజీ విగ్రహాలను ప్రతిష్టిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మశ్రీవేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సుప్రజావెంకట్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, ఆత్మకమిటీ చైర్మన్ గడీల కుమార్‌గౌడ్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేశ్, ఎంపీడీవో బన్సీలాల్, బీఆర్ఎస్ నాయకులు అప్జల్, దశరథరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పటాన్‌చెరు : జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్

ఆర్సీపురంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

జిన్నారం : గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రవీందర్‌గౌడ్

బొల్లారం : బీసీ కాలనీలో మహాత్ముడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి

ఆర్సీపురంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

గుమ్మడిదల : బొంతపల్లిలో మహాత్మాగాంధీ జయంతిలో పాల్గొన్న ఎంపీపీ సద్దిప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, పంచాయతీ పాలకులు

మున్సిపాలిటీని స్వచ్ఛతలో ముందుంచాలి

బొల్లారం, అక్టోబర్ 2 : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యక్తులు ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్‌పర్సన్ కొలన్ రోజాబాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన 'స్వచ్ఛతా హీ సేవా-2023' ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు సామాజిక శుభ్రతను కూడా బాధ్యతగా పాటించాలని పిలుపునిచ్చారు. అప్పుడే ఊరు, వాడ, పల్లె, పట్టణం అభివృద్ధిలో ముందుకు వెళ్తాయన్నారు. కార్యక్రమం ముగిసిన తరువాత కూడా ప్రతి ఒక్క రూ స్వచ్ఛతను ఇదే స్ఫూర్తితో పాటిస్తూ మున్సిపాలిటీని స్వచ్ఛ బొల్లారంగా ర్యాంకుల్లో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, వివిధ విభాగాల ప్రతినిధులు నిర్వీరామంగా క్షేత్రస్థాయిలో చేసిన సేవలను ప్రశంసించారు. పదిహేను రోజులుగా మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులో ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0, సురక్షా శివిర్, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలభాగస్వామ్యంతో నిర్వహించారు. ఈ మేరకు ఆయా వార్డులలో స్వచ్ఛత సేవలో భాగస్వాములైన వార్డు అధికారులు, ఆరోగ్య అధికారులు, సిబ్బంది, ఆశ వర్క ర్లు, మెప్మా ఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు, సఫాయి సిబ్బందితో పాటు వార్డులో సహకరించిన 200 మందిని గుర్తించి వారి సేవలకు స్వచ్ఛతాహి సేవా ప్రశంస పత్రాలను చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి, కమిషనర్ సంగారెడ్డితో కలిసి అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసే లా సహకరించిన కౌన్సిలర్లను కూడా సన్మానించా రు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి, ఆర్వో శ్రీధర్, మేనేజర్ నిర్మల, డాక్టర్లు రాధిక, భవానీ, కౌన్సిలర్లు చంద్రయ్య, శైలజ, సాయికిరణ్‌రెడ్డి, సతీశ్, శ్రీకాంత్‌యాదవ్, వైద్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, మున్సిపల్ సిబ్బం ది, ఆశ వర్కర్లు, మెప్మా ఆర్పీలు, అంగన్‌వాడీ టీచ ర్లు, సఫాయి మిత్ర సిబ్బంది, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలను అందజేస్తున్న చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి, కమిషనర్ సంగారెడ్డి

మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

బొల్లారం, అక్టోబర్ 2 : బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ పుట్టిన రోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నాయకులు కుర్ర సత్యనారాయణను ఆయన నివాసంలో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, నాయకులు ఈర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపి సన్మానిస్తున్న మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి

తీరిన పారిశ్రామికవాడ ఇబ్బందులు

బొల్లారం, అక్టోబర్ 2 : బొల్లారం ఐడీఏ పారిశ్రామికవాడలో నూతనంగా నిర్మించిన రోడ్డు అందుబాటులోకి వచ్చిందని బీఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రోడ్డుతో పారిశ్రామికవాడ ప్రజలు, కార్మికులు, యాజమాన్యాలకు ప్రయాణ ఇబ్బందులు ఉండవన్నారు. నేటి నుంచి పూర్తిస్థాయిలో రాకపోకలు సాగుతాయన్నారు. రోడ్డు సౌకర్యం కల్పించేందుకు కృషి చేసిన నాయకులకు పారిశ్రామికవాడ ప్రజలు, కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.